TG/TEL/25/A3731

# నిజం

## దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-137 పేజీలు:-4 మంగళవారం 28 - 04 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM



## దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత

- అకోలాలో 46.9 డిగ్రీలు నమోదు
- నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు
- దేశంలోని అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచన

మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో దేశంలోనే అత్యధికంగా 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు వీచాయి. ఈ సంవత్సరం మార్చి నెల నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు దాదాపు అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటాయి. దీనితో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఈ వారం మొత్తం దేశంలోని అనేక ప్రాంతాల్లో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నాగ్‌పూర్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల వరకు చేరుకోవచ్చని, కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. - మిగతా 2 లో

## విజయ్ ఎన్నికల అఫిడవిట్‌పై విచారణకు నో

పిటిషన్‌ను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు

- నటుడు విజయ్ ఎన్నికల అఫిడవిట్‌పై విచారణ కోరిన పిటిషన్‌ను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు
- ఆర్థిక వివరాలు తప్పుగా చూపారని, కొన్ని అంశాలు దాచిపెట్టారని పిటిషనర్ ఆరోపణ
- కోట్ల రూపాయల రుణాలు ఇస్తూ, తనకు అప్పులు లేవని ప్రకటించడంపై పిటిషన్‌లో అభ్యంతరం
- విజయ్‌పై దాఖలైన ఇలాంటి మరో పిటిషన్ హైకోర్టులో ఇంకా విచారణ దశలోనే ఉన్న వైనం



నటుడు, 'తమిళగ వెట్రి కళగం' పార్టీ చీఫ్ విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయన దాఖలు చేసిన నామినేషన్ అఫిడవిట్‌లోని ఆర్థిక వివరాలపై విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. వివరాల్లోకి వెళితే - మిగతా 2 లో

## ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అన్న కేటీఆర్



- కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పిస్తాం: కేటీఆర్
- పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణను అగ్రభాగన నిలపెట్టారని ఉద్ఘాటన
- ప్రజలు ఇచ్చిన పాత్రను బీఆర్ఎస్ సమర్థవంతంగా పోషిస్తోందని వ్యాఖ్యలు

కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి మళ్లీ బీఆర్ఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని - మిగతా 2 లో

# బీఆర్ఎస్‌పై సీఎం సంచలన కామెంట్స్

- 'శవానికి అలంకరణ చేసినా ప్రాణం రాదు'
- ఎన్నికల్లో 'గుండు సున్నా' ఇచ్చి బుద్ధి చెప్పారని గుర్తు చేశా
- "ఒకే చెరువు నుంచి వచ్చిన నీరు రంగు, రుచి మారదు" అంటూ, కుటుంబ పంచాయతీలతో
- కవిత కొత్త పార్టీ ప్రకటన, కుటుంబంలో నెలకొన్న అంతర్గత విభేదాల గురించి రేవంత్ రెడ్డి


2లో

తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో నిర్వహించిన 'చిట్ చాట్' రాజకీయ వర్గాల్లో పెను సంచలనం రేపింది. రాష్ట్రంలో కొత్తగా ఆవిర్భవిస్తున్న రాజకీయ పార్టీలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, కాళేశ్వరం ప్రాజెక్టుపై కోర్టు తీర్పు వంటి అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాల్లో ప్రతి పనికి ఒక ఉద్దేశం

## పిల్లలపై ఒట్టేసి చెప్పు

కవితకు తీన్మార్ మల్లన్న బహిరంగ సవాల్



- కవిత కొత్త పార్టీ ఏర్పాటు వెనుక సీఎం రేవంత్ హస్తం ఉందంటున్న మల్లన్న
- బీఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకే ఈ ఎత్తుగడ అని ఆరోపణ
- రేవంత్ కేబినెట్‌లో మంత్రి పదవి కోసం కవిత ప్రయత్నించారని వ్యాఖ్య

ఈ విషయం తెలిసే కేసీఆర్ ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని వెల్లడికవిత చదివేది రేవంత్ స్క్రిప్ట్ అని, - మిగతా 2 లో

## ఇరాన్ క్షిపణి దాడులు

యూఏఈకి ఐరన్ డోమ్ వ్యవస్థను పంపించిన ఇజ్రాయెల్




- ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులను అడ్డుకోవడానికి సాయం కోరిన యూఏఈ
- ఐరన్ డోమ్ వ్యవస్థతో పాటు ఆపరేట్ చేసేందుకు సైన్యాన్ని పంపిన ఇజ్రాయెల్
- ఇజ్రాయెల్ ప్రధానికి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

ఇరాన్‌తో యుద్ధం జరుగుతున్న తరుణంలో, ఇజ్రాయెల్ తన ప్రధాన రక్షణ వ్యవస్థ ఐరన్ డ్రోమ్ వ్యవస్థను - మిగతా 2 లో

## నేను రేపిస్టును కాదు

'మీరు భయంకరమైన వాళ్లు'.. రిపోర్టర్‌పై ట్రంప్ ఫైర్!



- వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌పై దాడికి యత్నించిన వ్యక్తి ఉదంతం
- దాడికి పాల్పడిన వ్యక్తి మేనిఫెస్టోను చదివిన రిపోర్టర్‌పై ట్రంప్ ఫైర్
- 'మీరు భయంకరమైన వ్యక్తులు' అంటూ జర్నలిస్టులపై తీవ్ర ఆగ్రహం
- తాను రేపిస్ట్‌ను, పీడోఫైల్‌ను కాదంటూ వివరణ ఇచ్చిన ట్రంప్
- అమెరికాలో హింసకు డెమొక్రాట్ల ద్వేషపూరిత ప్రసంగాలే కారణమని ఆరోపణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మీడియాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ - మిగతా 2 లో

## కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి: జస్టిస్ లీసా గిల్



నిజం న్యూస్ విజయవాడ ఏప్రిల్, 27: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ నూతన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. హారతి దర్శనం కోసం విచ్చేసిన వీరికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇంద్రకీలాద్రి పర్యటన విజయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న సి.జె కుటుంబానికి దుర్గగుడి పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి (జు.వా) స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్ వి.కె. శీనా నాయక్ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారి హారతి దర్శనంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్ అర్చక బృందం వేదమంత్రోచ్చారణల మధ్య సి.జె కుటుంబానికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రం మరియు తీర్థప్రసాదాలను అందజేశారు. వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.

## 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్'



- విశాఖ ఎయిర్ పోర్ట్ లో మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం
- విశాఖపట్నం చేరుకున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన టీడీపీ నేతలు, కార్యకర్తలు
- 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్' అంటూ ప్లకార్డులతో స్వాగతించిన యువత

ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న లోకేష్ గూగుల్ ప్రతినిధులతో సమావేశం కానున్న ఐటీ - మిగతా 2 లో

# చంద్రబాబుపై పాత జోకులు

- కమెడియన్ షోలో రచ్చ.. స్టేజ్‌పైనే క్షమాపణ
- బెంగళూరులో హైదరాబాద్ కమెడియన్ శరత్ ఉదయ్ షోలో గందరగోళం
- సీఎం చంద్రబాబుపై రెండేళ్ల క్రితం చేసిన జోకులపై టీడీపీ మద్దతుదారుల అభ్యంతరం
- వేదికపైనే కమెడియన్‌తో బలవంతంగా క్షమాపణ చెప్పించిన నిరసనకారులు
- ఇలాంటి చర్యలను ప్రోత్సహించబోమన్న ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- కళాకారులు హద్దులు మీరితే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరిక


2లో

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్టాండప్ కమెడియన్ శరత్ ఉదయ్ ప్రదర్శనకు బెంగళూరులో అంతరాయం ఎదురైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై

## చేసేదేమీ లేక 'గూగుల్' క్రెడిట్ చోరీకి యత్నిస్తున్నారు



- విశాఖకు గూగుల్ రావడం వెనుక లోకేష్ కృషి ఉందన్న అనురాధ
- గూగుల్ ప్రాజెక్టును వైసీపీ అడ్డుకోవాలని చూసిందని ఆరోపణ
- ఇప్పుడు క్రెడిట్ దొంగిలించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం
- వాళ్లు గంజాయి తెస్తే, తాము గూగుల్ తెచ్చామన్న అనురాధ
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై ప్రశ్నల వర్షం

విశాఖపట్నంకు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గూగుల్ ఏఐ హబ్ రావడం వెనుక ఐటీ శాఖ మంత్రి - మిగతా 2 లో

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 28 - 04 - 2026

## జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి






**నిజం న్యూస్ రంగారెడ్డి, ఏప్రిల్ 27:** జిల్లాలో పెట్రోల్ కు డీజిల్ కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సేల్స్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలో కొన్ని పెట్రోల్ బంకులలో పెట్రోల్ మరియు డీజిల్ కొరత ఉన్నటువంటి పరిస్థితి పై జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి జిల్లా ఎనర్జీ ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతోపాటు పెట్రోల్ బంక్ డీలర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు పెట్రోల్ బంక్ డీలర్లను ఎక్కువ మొత్తంలో కొద్దిమంది వినియోగదారులకు అమ్మకాలు జరపకుండా చూడాలని అదేవిధంగా అందరు వినియోగదారులు సాధారణ పద్ధతిలోని రోజువారి కొనుగోలు జరపాలని ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి ప్రమాదాలకు కారణం కారాదని తెలుపుతూ, ఈ విషయాన్ని కంపెనీ ప్రతినిధులతో పాటు టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు కూడా సాధారణ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు పరిస్థితి కొంత మెరుగుపడాలంటే కంపెనీలు సరఫరా పెంచడంతో పాటు పెట్రోల్ బంకుల్లో ఒక్క వినియోగదారునికి అధిక మొత్తంలో అమ్మకాలు జరపడం ఆపాలని అదేవిధంగా వినియోగదారులు కూడా అనవసరంగా కొనుగోలు చేసి కృత్రిమ కొరతకు కారణం కారాదని ఆయన తెలిపారు. ఆయిల్ కంపెనీ ప్రతినిధులుగా సేల్స్ ఆఫీసర్లు మాట్లాడుతూ ప్రజలు అనవసర భయాందోళనలకు గురై ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం వలన కృత్రిమ కొరత ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు యజమానులు సమీక్షలో భాగంగా మాట్లాడుతూ ఆయిల్ కంపెనీలు కొంత సరఫరాను పెంచితే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు.

### ఒక్కసారి రక్తదానం చేస్తే మీ కుటుంబం కూడా 'రక్తదాత' కుటుంబంగా గుర్తించబడుతుంది జనసేన నాయకులు: ప్రేమ కుమార్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27:** తలసీమియా రహిత తెలంగాణ రాష్ట్రం కోసం చత్రపతి ధర్మ రక్షణ సేన అధ్యక్షుడు కర్ర వేణు గోపాల్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ రోడ్ నెంబర్ 1 లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది తలసీమియా సోకిన వారికి నెలకు ఒకసారి రెండు నెలలకు ఒకసారి రక్త మార్పిడి చేయవలసి ఉంటుంది ఇప్పుడు వేసవికాలం కావడంతో రక్తం కొరత ఏర్పడుతుంది దానికి స్పందించి చత్రపతి ధర్మరక్షణ సేన తలసీమియా వ్యాధిగ్రస్తులకు సపోర్టుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ తలసీమియా రహిత తెలంగాణ ఏర్పాటు కోసం అందరం కృషి చేయాలని ,ప్రపంచంలోనే తయారు చైయలేనిది అంటే కేవలం రక్తం ఒకటే అని,యువత ఇలాంటి రక్తం దానం చేయడం చూసి ఒక్క సారి రక్తదానం చేస్తే మీ జీవితంలో మీరు ఒక్క రోగి ప్రాణాన్ని కాపాడినట్టే, మీ కుటుంబం కూడా 'రక్తదాత' కుటుంబంగా గుర్తించబడుతుంది వారిని అభినందించారు . కర్ర వేణుగోపాల్ ఈ రోజు 122 యూనిట్ ల రక్తం దాతల నుండి సేకరించామని తెలిపారు. సహకరించిన రక్త దాతలను, వారి కమిటీ సభ్యులందరినీ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కర్రి. బాలసుబ్రమణ్యం, గాలి అనిత ,తాండూర్ సునీత,జి.నాగేంద్ర ప్రసాద్,నాగేశ్వర్ గుప్తా,ఎస్. పవన్,కర్ర.లక్ష్మీ ప్రసన్న,కే. లక్ష్మి, పి. పవన్, వినోద్, హరిబాబు మరియు జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్, సలాది శంకర్, దాసరి వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ని (ఎల్ఓసి), అందించిన ఎమ్మెల్యే: అరికెపూడి గాంధీ



**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా కి చెందిన కోయ పుష్ప కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి జవీ=ఖీ ౯ూజ ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన జవీ=ఖీ - ౯ూజ మంజూరి పత్రాన్ని తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డ తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన గౌరవ ౯ూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా౯ూజ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం.

**CMRF వివరాలు**

1.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా కి చెందిన కోయ పుష్ప కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి జవీ=ఖీ ౯ూజ ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయలు మంజూరి అయినవి అని౯ూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని౯ూజ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..౯ూజ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన౯ూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి , సంజీవ రెడ్డి, లింగన్న , తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు విలేకరుల వత్తాసు

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27:** కూకట్పల్లి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొందరు విలేకరులు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా కొనసాగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన సమయంలో, కొందరు ప్రభావవంతుల ఒత్తిడితో వ్యవహారం ముసుగులో పడుతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా, "మేమున్నాం" అంటూ కొంతమంది విలేకరులు స్వల్ప లావాదేవీలు తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. దీంతో అక్రమ నిర్మాణాలు నిర్బంధం లేకుండా కొనసాగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే అక్రమాలకు అండగా నిలుస్తున్న వారిపై కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీకి 750 ఎలక్ట్రిక్ బస్సులు




**నిజం న్యూస్ ఆంధ్రప్రదేశ్, ఏప్రిల్, 27:** కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సీఈఎస్ఎల్) సీఈవో అఖిలేష్‌కుమార్ దీక్షిత్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించేందుకు 3,604 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు కోసం సీఈఎస్ఎల్ టెండర్ పిలిచిందని పేర్కొన్నారు.

## గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కాంగ్రెస్ కు కొత్త కార్యవర్గం

### సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



**నిజం న్యూస్ మెదక్, జహీరాబాద్, ఏప్రిల్ 27:** పార్లమెంట్ స్థాయి సమావేశం లో స్పష్టం చేసిన ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి , ఎంపి సురేష్ షెట్కార్, మెదక్, జహీరాబాద్ ఇంచార్జి లు ప్రీతం, అజ్మతుల్లా లు ఇకపై కాంగ్రెస్ పార్టీ కి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కొత్త కార్యవర్గాలు ఏర్పాటు కానున్నాయి. సోమవారం గాంధీ భవన్ లో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తెలియజేశారు. సోమవారం నాడు గాంధీ భవన్ లో జహీరాబాద్ , మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి లు, డిసిసి అధ్యక్షు లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, ఎంపి సురేష్ శెట్కార్, ఇంఛార్జ్ లు ప్రీతం, అహ్మతుల్లా లు పాల్గొన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ నుండి మొదలు కొని మూడు సంవత్సరాలు పూర్తి అయిన ప్రతీ ఒక్క గ్రామస్థాయి, మండల స్థాయి, బ్లాక్ స్థాయి అధ్యక్షులను మార్చాలని సమావేశం లో నిర్ణయం తీసుకున్నట్లు నిర్మలా జగ్గారెడ్డి వివరించారు. ఆ మేరకు ఆయా పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లో సమావేశాలు నిర్వహించి కార్యవర్గాలు ఎన్నుకుని పిసిసి కి పంపాలని ఆమె తెలిపారు. ఇప్పుడు ఎన్నుకోబోయే కమిటీ వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకు పనిచేస్తుందని అన్నారు. అందుకే కార్యవర్గ ఎన్నికల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని , కష్టపడే కార్యకర్తల కు ప్రాధాన్యం కల్పించాలని ఆమె కోరారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

## మన భూగర్భం మన గ్యాస్ ముందుగా మనకి హక్కు. చలసాని




**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 27:** ఈ మధ్యకాలంలో డీజిల్ కోసం రోడ్లమీద నిలబడటం గ్యాస్ కోసం మహిళలు ముఖ్యంగా చిన్నచిన్న హోటల్ మేస్సలు వాళ్ళు ఇబ్బందులు పడటం బాధాకరం ఎందుకంటే మా కృష్ణ గోదావరి జిల్లాల భూగర్భంలోని ఈ నిక్షేపాలు పెట్టుకుని అన్నారు. ఈ దేశంలో ఉత్పత్తి అయ్యే న్యాచరల్ గ్యాస్ లో దాదాపు మూడో వంతు మన ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తుంటే ఇక్కడ ఇళ్ళకి 200 రూపాయలకిాచీ+ ఇవ్వకుండా గుజరాత్ లో దాదాపు 30 లక్షల ఇళ్ళకి ఎలా ఇస్తారు అని అడిగారు? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హక్కుగా రావాల్సిన 50% రాయల్టీ ప్రాఫిట్ గ్యాస్ లో షేరు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని దీనికోసం ఎందాకైనా పోరాటానికి వెళ్తామని అన్నారు. ఇవన్నీ సాధించుకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఈ అప్పులు తెచ్చుకునే బాధ కొంతవరకు తప్పుతుంది అన్నారు. మన దగ్గర నుంచి గ్యాస్ లైన్ గుజరాతి మార్వాడి ఫ్యాక్టరీలకు వేసుకుంటా అది ఆంధ్రప్రదేశు కి వరమని పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం ఇదేమిటని ఎద్దేవా చేశారు. మన రాష్ట్రంలో గ్యాస్ మీద ఆధారపడి విద్యుత్తు ఉత్పాదన చేస్తున్న కంపెనీలను ఎండబెట్టి నేత రాష్ట్రాలకు సప్లై చేయటం దుర్మార్గమని అన్నారు. పైగా ఈ కంపెనీలకి మినిమం గ్యారెంటీ లెక్క రాష్ట్ర ప్రభుత్వం పెనాల్టీ రూపేనా నిధులు ఇవ్వటం ఇది మరీ దారుణం అని అన్నారు. మన గ్యాస్ ఇవ్వకుండా ఇరాన్ నుంచి గ్యాస్ వస్తుందని ఆ షిప్ ఒకటి బయలుదేరింది మా విశ్వ గురువుగారు గొప్పదనం అని చెప్పటం అసలు ప్రజలను ఫూల్ చేయడం కాదా అన్నారు. 2014లో క్రూడ్ ఆయిల్ ధర వి 130 బారెల్ వరకు వెళ్లిందని అప్పుడు డీజిల్ కేవలం 59 రూపాయలేనని, ఒక రూపాయి పెంచితే మోడీ అండ్ కో భయంకరమైన విమర్శలు చేశారని ఇప్పుడు ఏనాడు కూడా 130 డాలర్లకు చేరుకోకపోయినా ఈ డీజిల్ కొరత తాత్కాలింగ సృష్టించి ప్రజలను మాయ చేయడానికి కాదా అన్నారు. పాస్ అయిపోయిన 2023లోనే పాస్ అయిపోయిన చట్టం అయిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లును ఎవరో ఆఫ్ చేశారు అని గగ్గోలు చేసి ఇప్పుడు ఎన్నికలు అయిపోయిన తర్వాత ఈ పెట్రోల్ పంపు నాటకం మొదలు పెడతారా అన్నారు. తక్షణమే తెలుగు ప్రజలు దీని మీద స్పందించాలని మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్ కి రాయల్టీతోపాటు ప్రతి ఇంటింటికి ప్రతి మహిళ వంటింటికి 200 రూపాయలకి కనెక్షన్ ఇవ్వాలని ఆ తర్వాత తెలంగాణకి ఇవ్వాలని ఆ తర్వాతే దేశంలో మిగతా ప్రాంతాలకు తరలించాలని అన్నారు. దీని మీద ఇప్పటికే గుంటూరు విజయవాడ రాజమండ్రి లలో సమావేశాలు జరిగాయని రాష్ట్రమంతా ప్రజలంతా దీనిమీద స్పందించాలని కోరారు. మావిగన్ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ స్టేజ్ టు స్టేజ్ 3 స్టేజ్ ఫోర్ పేరిట జగన్ మాట్లాడింది అలా ఖర్చు ఎక్కువ ఎందుకు అవుతుంది అనేది ఒక ప్రతిపక్ష నాయకుడిగా స్పందించడం సహజమైననదని తప్పు లేదని అయితే మచిలీపట్నం విజయవాడ గుంటూరు లెక్కన 120 కిలోమీటర్ల రిబ్బన్ క్యాపిటల్ టైప్ ఈ ప్రపంచ చరిత్రలోనే ఏ దేశంలోనూ ఏ రాష్ట్రంలోనూ లేదని అన్నారు. అత్యంత విలువైన ఈ ప్రపంచంలో ఉన్న మేలైన కి గన్న సారవంతమైన డెల్టా సాయిల్ ని అది కూడా పల్లపు భూమిలో ఎలా రాజధాని అంటారని అన్నారు. అమరావతిలో ఇప్పుడు ఈ ఈ 75 వేల ఎకరాలలో నాలుగు వేల ఎకరాలు మాత్రమే జరీబు భూమి అని మిగతాదంతా మెట్ట, ఉప్పునీరుపడే సుద్ద నేల కూడా ఉందని ఇది చాలా మందికి తెలియదని అన్నారు. అందువల్ల ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా విభజన హామీల మీద కాడి పడేయకూడదని అలాగే ప్రభుత్వం చేసే ప్రజావ్యతిరేక చర్ల మీద నిలదీయాలి కానీ ఈ మల్ల ఈ డిస్ట్రక్షన్ పనులు మీద దృష్టి కంటే కన్స్ట్రక్షన్ మీద దృష్టి పెట్టాలని ఆయన ఎంత బలంగా పనిచేస్తే నిర్మాణాత్మకంగా అది రాష్ట్రానికి లాభం అని అన్నారు. అమరావతికి కేంద్రం సంవత్సరానికి 15 వేల కోట్లు చొప్పున నాలుగేళ్లు గ్రాంట్ ఇస్తారని భారతీయ జనతా పార్టీ నేతలు కుండ బద్దలు కొట్టి చెప్పారని ఇంతవరకు ఎంగిలి మెతుకులు తప్ప లేదని వాటి మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను కలుపుకుని ఒత్తిడి చేయాలని అన్నారు. సమాంతరంగా హిందూపురం నుంచి ఇచ్చాపురం వరకు అభివృద్ధి కేంద్రీకరణ మీద కూడా దృష్టి పెట్టాలని అన్నారు. అమరావతి నగర పరిసరాల్లో ఉపాధినిచ్చే బ్రాండిక్స్ అపాచీ బ్రాండ్ పరిశ్రమలు పెట్టించి ముందుగా వచ్చే ఆరు నెలలలో ఒక 20 వేల మందికి ఉపాధి ఇప్పిస్తే అప్పుడు అమరావతిలో ఆర్గానిక్ గ్రోత్ వస్తుందని దీని మీద ఇప్పటికే ముఖ్యమంత్రి కి సమాచారం పంపించామని అన్నారు. సమితి జిల్లా కార్యదర్శిజంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇవాళ పెట్రోల్ బంకులు వాళ్ళు మిగతావాళ్లు దీని బ్లాక్ చేస్తున్నారని డీజిల్ లేకుండా దీన్ని వెంటనే అధికారులు అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా విభజన హామీల మీద దృష్టి పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం శెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ అమరావతి మీద మొత్తం దృష్టి కాకుండా రాష్ట్రం మీద కూడా పెట్టాలని అయితే ఈ పెట్రోల్ డీజిల్ విషయంలో గ్యాస్ విషయంలో మన గ్యాస్ నిక్షేపాలు మనకు ఉపయోగం జరిగిన తర్వాత మాత్రమే ఇతర రాష్ట్రానికి తీసుకువెళ్లాలని లేదంటే ఉద్యమం తప్పదు అన్నారు. సమావేశంలో పాల్గొన్న సమితి సంయుక్త కార్యదర్శి తాటికొండ నరసింహారావు ఏ రోజు కూడా ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి కాడిపడవెయ్యలేదని మొన్ననే కాకినాడలో మిగతా అన్నిచోట్ల మీటింగ్లు సమావేశాలు విద్యార్థులతో పెడుతూనే ఉన్నామని ఈ ఎండాకాలం అయిన తర్వాత మా ఉద్యమాన్ని ముందుకు దూకిస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా సమితి అధ్యక్షుడు మల్లికార్జునరావు, భాష్యం నరసయ్య విద్యార్థి నాయకులు బండారపు యశ్వంత్, జె చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రతలో వెటర్నరీల పాత్ర వెలకట్టలేనివి

### ప్రపంచ వెటర్నరీ దినోత్సవంలో వక్తలు




**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 27:** ప్రజారోగ్యం, ఆహార భద్రతను కాపాడడంలో వెటర్నరీ వైద్యుల సేవలు వెలకట్టలేనివని ప్రముఖులు కొనియాడారు. రాజేంద్రనగర్‌లోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ లో పౌల్ట్రీ సైన్స్ విభాగం, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, పౌల్ట్రీ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'ప్రపంచ వెటర్నరీ దినోత్సవం 2026' వేడుకలు ఘనంగా జరిగాయి. వెటర్నరీలు : ఆహారం మరియు ఆరోగ్య రక్షకులు అనే నినాదంతో నిర్వహించిన ఈ సదస్సులో వైస్ ఛాన్సలర్ డా. ఎం. జ్ఞాన ప్రకాశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ ఆరోగ్య సంరక్షణలో పశు వైద్యుల పాత్రను చెప్పారు. అతిథిగా హాజరైన డా. ఎం. ఉదయ కుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు పోషకాహార భద్రత కల్పించడంలో ఈ రంగం ముందంజలో ఉందన్నారు.

**పరిశ్రమ -- విద్యాసంస్థల మధ్య సమన్వయం అవసరం**

పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బాయాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, విద్యాసంస్థలు, పౌల్ట్రీ పరిశ్రమల మధ్య బంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు. పౌల్ట్రీ ఉత్పత్తులపై సమాజంలో ఉన్న పలు అపోహలను శాస్త్రీయంగా తొలగించాల్సిన బాధ్యత వెటర్నరీ విద్యార్థులపై ఉందన్నారు.

**విద్యార్థుల్లో స్ఫూర్తి:** ఈ సందర్భంగా **"పౌల్ట్రీ ఉత్పత్తులు, జీవనశైలి వ్యాధులు:** అపోహలు - వాస్తవాలు" అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సాంకేతిక సెషన్‌లో డా. ముజీబ్ అతర్, డా. శ్రీనివాస్ రామరాజు వంటి నిపుణులు పౌల్ట్రీ రంగంలో ఉన్న అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వివరించారు. డా. ఆర్.ఎం.వి. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుక పౌల్ట్రీ రంగాన్ని కెరీర్‌గా ఎంచుకునే యువ నిపుణులకు దిశానిర్దేశం చేసే వేదికగా నిలిచింది.

## రెండు లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ని (ఎల్ఓసి), అందించిన ఎమ్మెల్యే: అరికెపూడి గాంధీ



**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా కి చెందిన కోయ పుష్ప కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి జవీ=ఖీ ౯ూజ ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన జవీ=ఖీ - ౯ూజ మంజూరి పత్రాన్ని తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డ తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన గౌరవ ౯ూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ౯ూజ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం.

జవీ=ఖీ వివరాలు

1.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా కి చెందిన కోయ పుష్ప కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి జవీ=ఖీ ౯ూజ ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయలు మంజూరి అయినవి అని ౯ూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ౯ూజ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..౯ూజ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన౯ూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి , సంజీవ రెడ్డి, లింగన్న , తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఎన్యూమ రేషన్ పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, డిసి చాముండేశ్వరి



**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2027 జనగణన కార్యక్రమంలో భాగంగా సోమవారం వివేకానంద నగర్ లోని౯ూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో సెల్ఫ్ ఎన్యూమ రేషన్ పోస్టర్ ను డీసీ చాముండేశ్వరి, తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి విడుదల చేసిన గౌరవ౯ూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా౯ూజ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2027 జనగణన కార్యక్రమంలో అందరూ బాగస్వాములు కావాలని , తొలి విడత గణన మొదలైంది అని,మే 10 వరకు ప్రజలు స్వచ్ఛందంగా ఆన్ లైన్ లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చు అని, ఈ 15 రోజుల పాటు సెల్ఫ్ ఎన్యూమ రేషన్( స్వీయ గణన) ప్రక్రియ కొనసాగుతుంది అని, ప్రజలు వెబ్ సైట్ లోకి లాగిన్ అయి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు అని, ఉదయం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుంది అని౯ూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఇందులో గృహ, వసతి, ఆస్తులకు సంబంధించిన 33 ప్రశ్నలు ఉంటాయి అని ఎలాంటి పత్రాలు అవసరం లేదు అని 15 నుండి 20 నిమిషాలలో ప్రక్రియ పూర్తవుతుంది అని, ఇది భారత దేశంలో నే మొట్టమొదటి పూర్తి స్థాయి డిజిటల్ జనగణన కావడం గొప్ప విషయం అని ,మే 11 నుండి జూన్ 9 వరకు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించే ప్రక్రియ ఉంటుంది అని౯ూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. దేశంలోని ప్రజల సామాజిక,ఆర్థిక స్థితిగతులను అంచనా వేయడానికి జనగణన ఒక గొప్ప సాధనం అని ,ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల ప్రణాళికలు, సుపరిపాలన మరియు వనరుల సమాన పంపిణీకి ఈ గణాంకాలే పునాది అని ,అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందాలంటే పౌరుల సహకారం ఎంతో అవసరం అని౯ూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలందరూ ఈ జనగణన యజ్ఞంలో బాగస్వామ్యులు కావాలని,స్వీయ గణన కు వచ్చే అధికారులకు కచ్చితమైన సమాచారాన్ని అందించాలని ,సరైన వివరాలు అందించి సహకరించాలని౯ూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు.

నిజం దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 28 - 04 - 2026

# ప్రాణాలను హరించే ఈ వ్యాధిని మన అలవాట్లతో అడ్డుకోవచ్చు ఎలాగంటే



క్యాన్సర్.. ఇది ప్రాణాంతక వ్యాధి. ఒంట్లో సైలెంట్ గా వృద్ధి చెంది ఒక్కసారిగా ప్రాణాలను బలి తీసుకుంటుంది. అయితే ఈ వ్యాధి వాడానికి కారణాలు అనేకం ఉన్నప్పటికీ.. మన రోజు వారీ కొన్ని అలవాట్లు ద్వారా జీవితంలో దీని బారీన పడకుండా అడ్డుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఏం చేయాలంటే. నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు చాప కింద నీరులా వేగంగా వ్యాపిస్తున్నాయి. ఇది తీవ్రమైన వ్యాధి అయినప్పటికీ సరైన జీవనశైలి, ఆహారాన్ని పాటించడం ద్వారా దీని ప్రమాదాన్ని తగ్గించవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జన్యువులకు సంబంధించిన కొన్ని కేసులు మినహా, చాలా వరకు క్యాన్సర్ కేసులు మన రోజువారీ అలవాట్లు, ఆహారానికి సంబంధించినవేనని డాక్టర్ రోహిత్ కపూర్ అంటున్నారు. అందువల్ల, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. కాబట్టి క్యాన్సర్ ప్రమాదం నుంచి బయటపడటానికి ఎలాంటి అలవాట్లను అలవర్చుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం. ఆరోగ్యకరమైన ఆహారం ఆకుకూరలు, పండ్లు, పోషకమైన ఆహారాలు తినడం చాలా ముఖ్యం. ఆహారంలో నారింజ, బత్తాయి వంటి నిమ్మజాతి పండ్లు, డ్రై ఫ్రూట్స్ చేర్చుకోవడం వల్ల ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఫాస్ట్ ఫుడ్, మసాలాలను అధికంగా తీసుకోవడం మానుకోవాలి. పొగాకు, మద్యానికి దూరం దూరం పొగాకు, మద్యం క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు. ధూమపానం, పొగాకు వాడకం నోరు, ఊపిరితిత్తులు, గొంతు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. మద్యం సేవించడం వల్ల కాలేయ క్యాన్సర్ రావచ్చు. అందువల్ల ఈ అలవాట్లకు దూరంగా ఉండటం అత్యవసరం.

# ఈ జ్యూస్ అందరికి మంచిది కాదు వీరు తాగితే ఆస్పత్రికి వెళ్లాల్సిందే!

మండే వేసవిలో ఉపశమనం పొందడానికి కొబ్బరి నీరు, చెరకు రసం వంటి రకరకాల ఆరోగ్యకరమైన పానీయాలను తాగడం సర్వసాధారణం . ఇవి శరీరాన్ని చల్లబరుస్తాయి. అందుకే జనాలు వీటిని ఎక్కువగా తీసుకుంటారు. కానీ మీకు తెలుసా...? చెరకు రసం అందరికీ మంచిది కాదు. వేసవిలో చల్లని పానియాలు, జ్యూస్‌లు తాగేందుకు అధిక మంది ఆసక్తి చూపుతారు. ముఖ్యంగా కొబ్బరి నీరు, చెరకు రసం వంటి రకరకాల ఆరోగ్యకరమైన పానీయాలను తాగడం సర్వసాధారణం . ఇవి శరీరాన్ని చల్లబరుస్తాయి. అందుకే జనాలు వీటిని ఎక్కువగా తీసుకుంటారు. కానీ మీకు తెలుసా...? చెరకు రసం అందరికీ మంచిది కాదు. అవును.. ఆరోగ్య నిపుణుల ప్రకారం కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని మితంగా తీసుకోవాలి. లేదంటే పూర్తిగా మానుకోవడం మంచిది. కాబట్టి చెరకు రసం ఎవరికి మంచిది కాదో, అది ఎలాంటి ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందో ఇక్కడ తెలుసుకుందాం. మధుమేహం వైద్యుల ప్రకారం మధుమేహం ఉన్నవారు చెరకు రసం తాగడం చాలా ప్రమాదకరం. ఇందులో సహజ చక్కెర అధికంగా ఉండటం వల్ల, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోలేని వారు దీనిని తాగకపోవడమే మంచిది. అధిక బరువు అధిక బరువు (ాదీజ) ఉన్నవారు కూడా చెరకు రసం తాగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఈ పానీయంలో కేలరీలు అధికంగా ఉంటాయి. ఇది మరింత బరువు పెరగడానికి దారితీస్తుంది. వైద్యుని సలహాతో వారానికి ఒకసారి మాత్రమే మితంగా దీనిని తీసుకోవడం మంచిది.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సందర్భంగా చందానగర్ పార్టీ ఆఫీస్ లో జండా ఎగరవేసిన మాజీ కార్పొరేటర్: బొబ్బ నవతారెడ్డి



**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27:** శేరిలింగంపల్లి నియోజికవర్గం చందానగర్ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి చందానగర్ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగుర వేసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ,శ్రీకాంత్,రాజన్న,సలీం,చందర్ రావు,గౌస్, రామ రావు,బాబా,దివ్య రెడ్డి,సునీత,ప్రమోద్,సగేష్ రెడ్డి,శ్రీనివాస్,శివ శంకర,ఇబ్రహీం,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు జన్మదిన వేడుకలు



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 27:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (పేట్ బషీరాబాద్) పరిధిలోని మీనాక్షి ఎస్టేట్స్‌లో, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు జన్మదిన సందర్భంగా +నవీజ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి, ఝాన్సీ, నల్లనాగుల కృష్ణా, పోల గంగాధర్, ప్రవీణ్ గౌడ్, రాజేష్, ప్రహ్లాద్, రవీందర్ రెడ్డి, చైతన్య, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్సీ కోదండరాములతో ప్రమాణ స్వీకారం చేయించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 27:** మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ , ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి సభ్యులుగా పదవీ స్వీకార ప్రమాణం చేసిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరయ్యారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన అజారుద్దీన్ , కోదండరాం తో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారి చాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డాక్టర్ వివేక్ వెంకటస్వామి , మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ , ఎంపీ వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహదేవపురం మరియు గాజులరామారం డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 27:** గాజులరామారం మరియు మహాదేవపురం డివిజన్ల కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఈరోజు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ రెండు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి అవకాశం వచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, పిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, సిహెచ్ బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, దంపనబోయిన శ్రీనివాస్, దేగల సతీష్, యాము సాగర్, దుగ్యాల ప్రసాద్, ఎండి తౌఫిక్, డాన్ శ్రీను, లక్ష్మీనారాయణ రెడ్డి, నరేందర్ రెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యలు వీరికి యమ డేంజర్ తింటే ప్రాణాలకే రిస్క్ ఈ విషయాలు తప్పక తెలుసుకోండి

















ఆదివారం వచ్చిందంటే చాలు.. ముక్క లేనిదే ముద్ద దిగదు. మరీ ముఖ్యంగా సీఫుడ్ ప్రియులకు రొయ్యల వేపుడు లేదా రొయ్యల కూర కనిపిస్తే ఆ గుమగుమలకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ప్రోటీన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉండే రొయ్యలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే అందరికీ రొయ్యలు అమృతం కావు. కొన్ని రకాల వ్యాధులు ఉన్నవారు రొయ్యలను తింటే, అది శరీరంలో విషంగా మారి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కీళ్ల నొప్పులు - యూరిక్ యాసిడ్: కీళ్ల నొప్పులతో బాధపడేవారు రొయ్యలకు దూరంగా ఉండటమే శ్రేయస్కరం. రొయ్యలలో ప్యూరిన్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో జీర్ణమైనప్పుడు యూరిక్ యాసిడ్‌గా మారుతాయి. రక్తంలో యూరిక్ యాసిడ్ పెరిగితే అది కీళ్ల మధ్య స్ఫటికాలుగా పేరుకుపోయి తీవ్రమైన నొప్పిని, వాపును కలిగిస్తుంది. దీన్నే గౌట్ అంటారు. రొయ్యలు తిన్న మరుసటి రోజే కీళ్ల నొప్పులు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కీళ్ల నొప్పులు - యూరిక్ యాసిడ్: కీళ్ల నొప్పులతో బాధపడేవారు రొయ్యలకు దూరంగా ఉండటమే శ్రేయస్కరం. రొయ్యలలో ప్యూరిన్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో జీర్ణమైనప్పుడు యూరిక్ యాసిడ్‌గా మారుతాయి. రక్తంలో యూరిక్ యాసిడ్ పెరిగితే అది కీళ్ల మధ్య స్ఫటికాలుగా పేరుకుపోయి తీవ్రమైన నొప్పిని, వాపును కలిగిస్తుంది. దీన్నే గౌట్ అంటారు. రొయ్యలు తిన్న మరుసటి రోజే కీళ్ల నొప్పులు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కిడ్నీ వ్యాధులు - థైరాయిడ్ హెచ్చుతగ్గులు: రొయ్యలలో సోడియం మరియు పొటాషియం నిల్వలు ఎక్కువ. మూత్రపిండాల సమస్య ఉన్నవారు ఈ ఖనిజాలను ఫిల్టర్ చేయలేరు. దీనివల్ల కిడ్నీలపై అదనపు భారం పడి పరిస్థితి విషమిస్తుంది. సముద్రపు ఆహారంలో అయోడిన్ నిల్వలు సహజంగానే ఎక్కువ. థైరాయిడ్ మందులు వాడుతున్న వారు రొయ్యలు ఎక్కువగా తీసుకుంటే, అయోడిన్ మోతాదు పెరిగి హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంది. కిడ్నీ వ్యాధులు - థైరాయిడ్ హెచ్చుతగ్గులు: రొయ్యలలో సోడియం మరియు పొటాషియం నిల్వలు ఎక్కువ. మూత్రపిండాల సమస్య ఉన్నవారు ఈ ఖనిజాలను ఫిల్టర్ చేయలేరు. దీనివల్ల కిడ్నీలపై అదనపు భారం పడి పరిస్థితి విషమిస్తుంది. సముద్రపు ఆహారంలో అయోడిన్ నిల్వలు సహజంగానే ఎక్కువ. థైరాయిడ్ మందులు వాడుతున్న వారు రొయ్యలు ఎక్కువగా తీసుకుంటే, అయోడిన్ మోతాదు పెరిగి హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంది. అలెర్జీలు: చాలామందికి కొన్ని రకాల ఆహార పదార్థాలు పడవు. ముఖ్యంగా సీఫుడ్ అలెర్జీ అనేది ప్రపంచవ్యాప్తంగా చాలా సాధారణం. రొయ్యలు తిన్న కొన్ని నిమిషాల్లోనే చర్మంపై ఎర్రటి దద్దుర్లు, దురద, పెదవులు లేదా కళ్ళు వాచడం వంటివి జరిగితే అది అలెర్జీకి సంకేతం. ఇది తీవ్రమైతే శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది, రక్తపోటు పడిపోతుంది. దీన్నే వైద్య పరిభాషలో అనాఫిలాక్సిస్ అంటారు. సకాలంలో చికిత్స అందకపోతే ఇది ప్రాణాపాయానికి దారితీస్తుంది అలెర్జీలు: చాలామందికి కొన్ని రకాల ఆహార పదార్థాలు పడవు. ముఖ్యంగా సీఫుడ్ అలెర్జీ అనేది ప్రపంచవ్యాప్తంగా చాలా సాధారణం. రొయ్యలు తిన్న కొన్ని నిమిషాల్లోనే చర్మంపై ఎర్రటి దద్దుర్లు, దురద, పెదవులు లేదా కళ్ళు వాచడం వంటివి జరిగితే అది అలెర్జీకి సంకేతం. ఇది తీవ్రమైతే శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది, రక్తపోటు పడిపోతుంది. దీన్నే వైద్య పరిభాషలో అనాఫిలాక్సిస్ అంటారు. సకాలంలో చికిత్స అందకపోతే ఇది ప్రాణాపాయానికి దారితీస్తుంది గుండె సమస్యలు - అధిక కొలెస్ట్రాల్: రొయ్యలలో కొలెస్ట్రాల్ శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. రక్తంలో ఇప్పటికే చెడు కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు లేదా గుండె సంబంధిత సమస్యలతో బాధపడేవారు రొయ్యలను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇది చివరికి గుండెపోటుకు దారితీయవచ్చు. గుండె సమస్యలు - అధిక కొలెస్ట్రాల్: రొయ్యలలో కొలెస్ట్రాల్ శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. రక్తంలో ఇప్పటికే చెడు కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు లేదా గుండె సంబంధిత సమస్యలతో బాధపడేవారు రొయ్యలను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇది చివరికి గుండెపోటుకు దారితీయవచ్చు. వండే ముందు ఈ జాగ్రత్త తప్పనిసరి: ఆరోగ్యంగా ఉన్నవారు కూడా రొయ్యలను వండేటప్పుడు ఒక ముఖ్యమైన విషయాన్ని మర్చిపోకూడదు. రొయ్య వెనుక భాగంలో ఉండే నల్లటి నరాన్ని కచ్చితంగా తీసివేయాలి. అది రొయ్య యొక్క విసర్జక పదార్థం. దాన్ని క్లీన్ చేయకుండా తింటే జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్ అయ్యే అవకాశం ఉంటుంది. కాగా ఆరోగ్యానికి మంచిదే కదా అని అతిగా తినడం ఏ ఆహారమైనా ప్రమాదకరమే. వండే ముందు ఈ జాగ్రత్త తప్పనిసరి: ఆరోగ్యంగా ఉన్నవారు కూడా రొయ్యలను వండేటప్పుడు ఒక ముఖ్యమైన విషయాన్ని మర్చిపోకూడదు. రొయ్య వెనుక భాగంలో ఉండే నల్లటి నరాన్ని కచ్చితంగా తీసివేయాలి. అది రొయ్య యొక్క విసర్జక పదార్థం. దాన్ని క్లీన్ చేయకుండా తింటే జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్ అయ్యే అవకాశం ఉంటుంది. కాగా ఆరోగ్యానికి మంచిదే కదా అని అతిగా తినడం ఏ ఆహారమైనా ప్రమాదకరమే.

# వయసు ఓ సంఖ్య మాత్రమే

## అచ్యుతుని రాజ్యశ్రీ

**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 27:** వయసు మీద పడుతున్న కొద్దీ 'అమ్మో ఇక ఏమీ చేయలేము, వయసు అయిపోతుంది, ఇక శరీరం సహకరించడం లేదు' అనుకునే వారు మన చుట్టూ ఎందరో ఉంటారు. కానీ వయసు కేవలం ఓ సంఖ్య మాత్రమే, మనం అనుకున్నది సాధించడానికి, ఇష్టమైన రంగంలో రాణించడానికి వయసుతో సంబంధం లేదు అనుకునేవారు కూడా ఎందరో ఉన్నారు. ఈ కోవకే చెందుతారు తాడికొండ రాజేశ్వరి. అరవై ఏండ్లు నిండినా పదహారేండ్ల అమ్మాయిలా ఎంతో ఉత్సాహంగా ఉంటారు. ఈ వయసులో స్కూటీపై తిరుగుతూ పిల్లలకు పాటలు, డ్యాన్స్ నేర్పిస్తూ వారిని ఉత్సాహపరుస్తూ తనూ నిత్య యవ్వనురాలిగా ఆనందంగా జీవిస్తున్నారు. ఇదే కళలకు ఉన్న మహత్యం అంటారు ఆమె. ఈశ్వర్ కూచిపూడి కళాక్షేత్రం నిర్వాహిస్తూ కళారంగానికి ఎన్నో సేవలు అందిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో... రాజేశ్వరి తాడేపల్లిగూడెంకి చెందిన నృత్య కళాకారిణి. ఎం.బి.ఎ.లో చేరి సగంలోనే మానేశారు. తండ్రి సైంటిఫిక్ కంపెనీలో పనిచేశారు. అమ్మ నాన్నలకి ముగ్గురు కూతుళ్లు ఒక కొడుకు. రాజేశ్వరి పెద్ద కుమార్తె. మచిలీపట్నం అనిబిసెంట్ శిశువిద్యామందిర్‌లో పదవ తరగతి వరకు చదివారు. తెలుగు భాష అంటే ఆమెకు చాలా ఇష్టం. చిన్నతనం నుండి ఆటల్లో, పాటల్లో, డాన్స్‌లో పాల్గొని బహుమతులు తెచ్చుకునేవారు. తల్లి వైపు వారు సంగీత కళాకారులు. విజయశ్రీ భాగవతారిణి అనే కళాకారిణి హరికథలు చెప్పడంలో దిట్ట. ఈమె రాజేశ్వరికి పెదతల్లి.

### స్కూల్ నడిపిస్తూ...

బి.కాం. పూర్తి చేసిన రాజేశ్వరి ఆ రోజుల్లో ఉచితంగా నృత్యం నేర్పించే వేదాంతం సత్యనారాయణ వద్ద డ్యాన్స్ నేర్చుకున్నారు. తర్వాత కాలంలో వెంపటి చినసత్యం వద్ద పదేండ్లు నేర్చుకున్నారు. తాడేపల్లి గూడెంలో ఆయన దగ్గర నృత్యంలో మెళకువలు నేర్చుకున్న ఆమె పెళ్లి కావటంతో హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఇద్దరు కూతుళ్లకు పెండ్లి చేసిన తర్వాత భర్తతో కలిసి న్యూమార్క్ అనే చిన్నపిల్లల పాఠశాలను నడుపుతున్నారు. మూడవ తరగతి వరకు ఆ బడి నడుపుతున్న ఆ దంపతులు దీంతో పాటు బేబీ కేర్ సెంటర్ కూడా నిర్వహిస్తున్నారు.

### స్కూటీపై తిరుగుతూ...

రాజేశ్వరి పగలు బడి పిల్లలకి పాటలు, పద్యాలు, శ్లోకాలు నేర్పుతారు. సాయంత్రం 6 నుండి 8 వరకు బైక్ పై వెళ్లి మూడు బ్రాంచీల్లో డాన్స్ నేర్పిస్తారు. ఈమె తన డాన్స్ పిల్లలతో దేశంలోని అనేక ప్రాంతాల్లో నృత్య ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇప్పటి వరకు కాశీ, అయోధ్య, షిర్డీ, బాసర, శ్రీశైలంలో 30 మంది పిల్లలతో ఆమె ప్రదర్శనలు ఇప్పించారు. జనాల మెప్పు పొందారు. అంతర్జాతీయ కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. రాజేశ్వరి ప్రస్తుతం మేడ్చల్ జిల్లాలో తన సేవలు అందిస్తున్నారు. కొన్ని పాటలకు తనే స్వయంగా డాన్స్ కంపోజ్ చేస్తారు. పాటలు కూడా ఆమే రాస్తారు. అలాగే కొరియోగ్రఫీ కూడా ఈమె చూసుకుంటారు. రాజేశ్వరి హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### ఎన్నో అవార్డులు

ఈమెకు వచ్చిన అవార్డులలో ముఖ్య మైనవి రోశయ్య చేతుల మీదుగా బంగారు కంకణం, నాట్యమయూరి బిరుదు పొందారు. ఇక డాక్టర్ దుర్గా రాజేశ్వరి నాట్యమయూరి బిరుదుతో పాటు మూడు సార్లు కళానంది, ఒక స్వర్ణనంది పొందారు. అలాగే ఏడు ఇంటర్నేషనల్ అవార్డులు, మూడు నేషనల్ అవార్డులు పొందారు. ఈ ఏడాది ఉగాది నందీ పురస్కారాన్ని అందుకున్నారు. రాజ్యసభ ఎం.పి. ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా మయూరి ఆర్ట్స్ నంది పురస్కారం అందుకోవటం తన మధుర స్మృతి అంటారామె. 60 ఏండ్లు నిండినప్పటికీ రాజేశ్వరి ఎంతో చురుగ్గా స్కూటీపై వెళ్లి డాన్స్ క్లాసులు తీసుకోవటం అనేది నేటి యువతకి ఆదర్శం. తన పిల్లలతో రేడియో ప్రోగ్రామ్స్ కూడా చేయిస్తున్నారు. ఈ విధంగా మంచి కళాకారులను తయారుచేస్తున్న ఆమె అందరికీ ఆదర్శ.




# మీకెప్పుడైనా అర్ధరాత్రి ఆకలి అనిపించిందా ఇది దేనికి సంకేతమో తెలుసా



అర్ధరాత్రి ఒక్కోసారి విపరీతమైన ఆకలి వేస్తుంది. దీంతో చాలా మంది ఇంట్లో ఏవైనా స్నాక్స్ ఉంటే తిని నిద్రపోతుంటారు. ఇది సాధారణమని భావించి నిర్లక్ష్యం చేయవద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా ప్రతిరోజూ జరిగితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ఇంతకీ దీనికి కారణం ఏమిటి? ఇది అనారోగ్య సంకేతమా? నిద్రకూ ఆకలికీ మధ్య సంబంధం ఏమిటి? ఇలా ఎందుకు కొంతమంది పగలు మూడు పూటలా వేళకు భోజనం చేసినా రాత్రిపూట మాత్రం తరచుగా ఆకలిగా అనిపిస్తుంటుంది. అర్ధరాత్రి నిద్రలేచి ఏదైనా తినాలనిపించడం ఒక్కోసారి జరుగుతుంది. ఇది సాధారణమని భావించి నిర్లక్ష్యం చేయవద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా ప్రతిరోజూ జరిగితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ఇంతకీ దీనికి కారణం ఏమిటి? ఇది అనారోగ్య సంకేతమా? నిద్రకూ ఆకలికీ మధ్య సంబంధం ఏమిటి? ఇలా ఎందుకు జరుగుతుంది? వంటి విషయాలు ఇక్కడ తెలుసుకుందాం. అర్ధరాత్రి ఆకలికి కారణం ఏమిటి రాత్రిపూట ఆకలిగా అనిపించడం అనేది శరీరానికి ఎక్కువ శక్తి అవసరమని సూచించే ఒక సంకేతం. ఇది సాధారణమే అయినప్పటికీ దీనికి ఒక కారణం ఉందని డాక్టర్ దీపక్ కుమార్ అంటున్నారు. మెదడు శరీరానికి ఆకలి సంకేతాలను పంపుతుంది. దీనివల్ల రాత్రిపూట కూడా తినాలని శరీరానికి అనిపిస్తుంది. ఇది ఏదైనా వ్యాధి లక్షణమా కొన్ని సందర్భాల్లో దీనిని 'నైట్ ఈటింగ్ సింన్డ్రోమ్' అనే సమస్యగా పరిగణించవచ్చు. ఈ పరిస్థితిలో రాత్రిపూట ఆకలి ఎక్కువగా అనిపిస్తుంది. దీంతో ఏదైనా తినడానికి పదేపదే నిద్రలేస్తుంటారు. కానీ ఇది ప్రతిరోజూ జరిగితేనే సమస్యగా పరిగణిస్తారు. ఇది వారానికి ఒకటి లేదా రెండుసార్లు జరిగితే సమస్య అవుతుందని అంటారు.